క్లుప్తంగా

ప్రతి గ్రామంలోనూ జోరుగా ఫ్యాన్ గాలి


ఉండిలో ప్రచారం నిర్వహిస్తున్న పాతపాటి వర్మ, ఎంపీపీ, జడ్పీటీసీ తదితరులు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పాలనతో మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఫ్యాన్ గాలి జోరుగా వీస్తుందని మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు కుమారుడు వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకుడు పాతపాటి వర్మ అన్నారు. గురువారం ఆయన ఉండి ఒకటవ సచివాలయ పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయండి అని అడిగే దమ్మున్న నాయకుడు జగనన్న అని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ పాల్గొన్నారు.

జనం మెచ్చిన జగన్ పథకాలు


చెరుకుమిల్లిలో ప్రచారం చేస్తున్న పీవీఎల్ సోదరుడు గోపాలకృష్ణంరాజు

ఆకివీడు: జనం మెచ్చిన పథకాల్నే జగన్ అమలుజేసి పేదల అభివృద్ధికి తోడ్పడ్డారని ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు సోదరుడు పెన్మెత్స గోపాలకృష్ణంరాజు చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో గురువారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందిన తీరును వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. గ్రామ పెద్దలు దాట్ల బోసు రాజు, మంతెన సునిల్‌కుమార్, దాట్ల రంగరాజు, సర్పంచ్ నందమూరి ప్రకాశం, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సైదాల సూర్యనారాయణ, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మంతెన రామచంద్రరాజు(సుఖి), ఆర్బీకే డైరెక్టర్ ఎరిచర్ల సాంబర్లిన్, అద్దంటి ప్రసాద్, కురెళ్ల మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో లబ్ధి


రాయకుదురులో ప్రచారం చేస్తున్న నాయకులు

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసే పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమేనని పలువురు నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా వైఎస్సార్ సీపీ ప్రచారం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుల, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ, అభివృద్ధిని చూసి ఓటు వేయాలి


బొండాడలో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కాళ్ల: ఉండి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ, అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నే నాగరాజు విజ్ఞప్తి చేశారు. బొండాడ గ్రామంలో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మన్నె శ్రీనివాస్, కందుల హనుమ, మన్నే సోమేశ్వరరావు, పెన్మెత్స రంగరాజు, మందపాటి రవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి సీఎం జగన్


సమావేశంలో మాట్లాడుతున్న గ్రంధి సాగర్

వీరవాసరం: జగనన్న చెప్పారంటే చేస్తారు అంతే అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తనయుడు గ్రంధి సాగర్ తెలిపారు. యాదవ సమాఖ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గొలగాని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన యాదవ సంఘం ఆత్మీయ సమావేశంలో పాల్గొని గురువారం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గ్రామ సర్పంచ్ గెద్దం భారతి, వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం.. జగన్‌తో సాధ్యం

- ప్రజల చెంతకే పాలన
- సచివాలయ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు
- నియోజకవర్గంలో 34 సచివాలయాల ఏర్పాటు
- రూ.13.60కోట్లతో శాశ్వత భవనాల నిర్మాణం


భీమవరం మండలం శ్రీరామపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం (ఫైల్)


భీమవరం మండలం తాడేరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం (ఫైల్)

భీమవరం: గాంధీజీ కలలు కన్నగ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. దేశంలోని మరే రాష్ట్రంలోనూ లేనివిధంగా గ్రామ, వార్డు సచివాలయవ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. రెండు వేలమందికి జనాభాకు ఒక సచివాలయం చెప్పున నిర్మించారు. అవినీతికి తావు లేకుండా కులమత, వర్గ,పార్టీ బేధాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిచేందుకు చర్యలు తీసుకున్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వేలాది స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు. గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలకు సంక్షేమ పథకాలుల చేరవేసేందుకు వీలుగా సచివాలయాలకు అనుసంధానంగా వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారు. ప్రతినెల ఒకటో తేదీనే పింఛనుదారులకు ఇంటి తలుపు తట్టి పెన్షన్లు అందిస్తున్నారు. గతంలో ఏదైనా ఏమైనా ధ్రువీకరణ పత్రం కావాల్సివ్తే మండల కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడా అవసరం లేకుండా గ్రామ సచివాలయాలద్వారా అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్నారు. పింఛను, ఆరోగ్య, ఆధార్ కార్డులు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో సహా 544 సేవలను నిర్ధిష్ట కాల వ్యవధిలో అందుబాటులోకి తెచ్చారు. గతంలో ఇదే పత్రాల కోసం ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లి ఆదికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడా కష్టాలకు తెర పడింది. భీమవరం నియోజకవర్గంలో మొత్తం 34 గ్రామ సచివాలయాలున్నాయి. వాటిలలో మున్సిపాల్టీ పరిధిలో సచివాలయాలు పనిచేస్తున్నారు.

సచివాలయాల ద్వారా 544 సేవలు

సచివాలయంలో 11శాఖలకు చెందిన 544సేవలను ప్రజలకు అందిస్తున్నారు. ప్రధానంగా గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్,వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీసుల, అగ్రికల్చర్, ఉద్యానశాఖ, పశు సంవర్ధకశాఖల సహాయకులు, విలేజ్ సర్వేయర్, వీఆర్వోలు, ఎనర్జీ అసిస్టెంట్ (జూనియర్ లైన్‌మన్), ఏఎన్‌ఎం, వంటి పోస్టులు నియమించారు.

వందలాది మందికి ఉద్యోగాలు

ఒక్కో సచివాలయంలో ఎనిమిది మంది నుంచి పది మంది చొప్పున సిబ్బందిని నియమించారు. ఈలెక్కన నియోజకవర్గంలో 34సచివాలయాలు ద్వారా సుమారు 500మంది నిరుద్యోగులకు ఉపాధి లభించింది. సచివాలయ వ్యవస్థకు అనుసంధానంగా ప్రతి 50గృహాలకు ఒక వలంటీర్ చొప్పున నియమించారు. నియోజకవర్గంలో 600మంది వలంటీర్లు లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడంలోసహకరిస్తున్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 1500మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభించాయి. ప్రజలకు వైద్య సేవలను త్వరితగతిని సకాలంలో అందించడానికి భీమవరం మండలంలో మూడు, వీరవాసరం మండలంలో ఒకటి నిర్మించారు. వీటికి ఒక్కొక్కటి రూ. 75 లక్షలు ఖర్చు చేశారు. నియోజకవర్గంలో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు అందుబాటులో ఉండడంతో ప్రజలకు వ్యయ, ప్రయాసలు తప్పడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



భీమవరంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం (ఫైల్)



వీరవాసరం మండలం తోలేరులో నూతనంగా నిర్మించిన సచివాలయం(ఫైల్)


భీమవరం మండలం తుందుర్రులో నూతనంగా నిర్మించిన సచివాలయం (ఫైల్)

ఈ తిప్పలెందుకు బాబూ..!


సిద్ధాపురంలో క్యూలో నిలబడిన పింఛన్ దారులు

ఆకివీడు: పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు గురువారం బ్యాంకుల వద్ద పడిగాపులు పడ్డారు. ఎన్నికల కోడ్ నిబంధనల కారణంగా వలంటీర్ల ద్వారా ఇంటింటికీ పింఛన్‌ను నిలిపివేశారు. ఏప్రిల్‌లో సచివాలయాల వద్ద అందజేయగా, ఈనెల పింఛన్లను నేరుగా బ్యాంకు ఖాతాలకు జమచేశారు. దీంతో లబ్ధిదారులు పింఛన్ సొమ్ము తెచ్చుకునేందుకు బ్యాంకుల వద్ద బారులు తీరారు. కొందరికి బ్యాంక్ ఖాతాలు మూసివేశామని, మళ్లీ ఎకౌంట్ తెరిచేందుకు ఫొటోలు, ఆధార్ జిరాక్స్ కాపీలతో మళ్లీ రావాలని చెప్పడంతో వారు లబోదిబోమంటూ వెనుదిరిగారు. దీనికితోడు ఎండలు మండిపోతుండడంతో వృద్ధులు అల్లాడిపోయారు. మండలంలోని సిద్ధాపురం గ్రామంలోని స్టేట్ బ్యాంక్ శాఖ వద్ద పింఛన్ కోసం వృద్ధులు బారులు తీరి నిలబడ్డారు. సచివాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన మంచినీళ్లు, ఓఆర్ఎస్ నీళ్లను పింఛన్‌దారులకు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అందజేశారు. తెల్లవారుజామునే పింఛన్ అందుకునే మాకు ఈ తిప్పలెందుకు బాబూ అంటూ వారు వాపోతున్నారు.

'జనసేనలో గుర్తింపు లేదు'

ఉండి: జనసేన పార్టీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని ఉండికి చెందిన కరిమెరక వెంకటేశ్వరరావు(రవి టైలర్స్) తెలిపారు. గురువారం ఆయన ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి వారి వెంటే ఉన్నామని, తరువాత జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ఉండిలో సేవలందిస్తున్నామన్నారు. అయితే ఆ పార్టీలో కార్యకర్తలకు తగిన గుర్తింపు, విలువ లేకపోవడంతో తాను ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భీమవరాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతా


12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


తుందుర్రులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


వీరవాసరంలో ప్రచారంలో పాల్గొన్న గ్రంధి శ్రీనివాస్

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశం చౌక్): రాష్ట్రంలోనే భీమవరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని 11, 12, 13, 14, 15, 24 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆయనకు ప్రజలు అడగడుగునా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో భీమవరం నియోజవకర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినట్లు తెలిపారు. తనకు ఎమ్మెల్యేగా మరోసారి అవకాశమిస్తే భీమవరంను మెట్రోపాలిటన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. నర్సాపురం ఎంపీగా గూడురి ఉమాబాలను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి పదవిని సైతం వదులుకున్నా..

భీమవరం అభివృద్ధి కోసం తాను మంత్రి పదవి సైతం వదులుకున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో నూతన పశ్చిమగోదావరి జిల్లాకు భీమవరంను జిల్లా కేంద్రంగా చేయడం జరిగిందన్నారు. అలాగే భీమవరం పట్టణంలో రోడ్లు, డ్రెయినేజీలు అనేకం అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, గూడూరి జగదీష్, తోట భోగయ్య, నల్లం రాంబాబు, గంట సుందరకుమార్, పాలపర్తి జోన, యర్రంశెట్టి చందు, ముద్దుల కరుణ్ కుమార్, నందమూరి ఆంజనేయులు, భూసారపు లక్ష్మి, కందికట్ల ఎడ్వర్డ్, తుళ్లూరి చంటి, కొప్పుల సత్తిబాబు, రామాయణం సత్యనారాయణ, కర్రెడ్డి సీతారామయ్య, రేలంగి శ్రీనివాస్, సాల శ్రీను, సాల అశోక్, కుర్మదాసు వాసు, నాగలక్ష్మి, విజయలక్ష్మి, నందమూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీకి చెందిన భీమవరం నియోజకవర్గ తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు కోటిపల్లి నాగరాజు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరాడు.

తుందుర్రులో ఎన్నికల ప్రచారం

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని తుందుర్రులో సర్పంచ్ ఆరేటి సత్య వెంకట వీరాస్వామినాయుడు (పెద్దబ్బు), వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జడ్డు తాతాలు, జవ్వాది సత్యనారాయణ, కొట్టు త్రినాథ్ (నెం.2), మద్దా పాలు రాజు, దొంగ హరి బాబు, కోయ నగేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ నినాదం

వీరవాసరం: వైఎస్సార్ సీపీ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారలో భాగంగా గురువారం సాయంత్రం వీరవాసరం మండలంలో రాయకుదురు, తోకలపూడి, పంజావేమవరం, జొన్నలపాలెం, ఉత్తరపాలెం, చింతలకోటి గరువు తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు నేడు కూడా భీమవరం నియోజవర్గం తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గోల గాని సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గెద్దం భారతి, గెద్దం భాస్కరరావు, గూడూరి ఓంకారం, పంజా జానకీ రామయ్య, పంజా శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

ఉండి: చినపుల్లేరు గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న దయతో వలంటీర్లుగా ప్రజాసేవ చేసే భాగ్యం తమకు దక్కిందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తుంటే వారి కళ్లలో చూసిన ఆనందం వర్ణించలేనిదని అన్నారు. ఇక్పై వైఎస్ జగన్‌ను గెలిపించేందుకు తామంతా కృషి చేస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమవరం: ఉండిలోని విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 7 నుంచి 11 గంటల వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్‌ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

జగన్ చేసిన మంచే గెలిపిస్తుంది

వైఎస్సార్ సీపీ ఉండి ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు


కోలమూరులో బైక్ ర్యాలీలో పాల్గొన్న పీవీఎల్, పార్టీ నేతలు


ఏలూరుపాడులో ప్రచారం నిర్వహిస్తున్న పీవీఎల్

ఉండి: కుల, మత, పార్టీలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన మంచే వైఎస్సార్ సీపీ విజయానికి దోహదపడుతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. గురువారం ఉండి మండలం కోలమూరు, ఉప్పులూరు, యండగండి, ఉణుదుర్రు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడుగడుగునా పీవీఎల్‌కు హారతులు పట్టి, గజమాలలతో సత్కరించారు. కోలమూరులో సర్పంచ్ నడింపల్లి సత్యవతి, ఉ పసర్పంచ్ నడింపల్లి రామకృష్ణంరాజు, యువ నాయకుడు గంద్రాజు రాజేష్‌వర్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. పీవీఎల్‌ను స్వాగతించేందుకు గ్రామమంతా తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడుతూ ప్రతి ఎన్నికల్లో ప్రజలు ఎలా స్పందిస్తారో, ఎవరికి ఓట్లు వేస్తారో అభ్యర్థులు భయపడేవారని, కానీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో పక్షపాతానికి తావులేకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో ప్రజలంతా జగన్ పక్షాన నిలుస్తున్నారని చెప్పారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేసి వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి నాయకుల ప్రలోభాలకు ప్రజలు మోసపోయే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజల ఆశీస్సులు, దేవుని చల్లని దీవెనలతో ఉండి అసెంబ్లీ స్థానం, నరసాపురం పార్లమెంట్ స్థానం వైఎస్సార్‌సీపీ దక్కించుకోవడం ఖాయమని పీవీఎల్ ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల పరిశీలకుడు పాతపాటి వర్మ, కోలమూరు, ఉణుదుర్రు, యండగండి సర్పంచ్‌లు నడింపల్లి సత్యంవతి రామకృష్ణంరాజు, గోగులమండ చినకృష్ణమూర్తి, పిన్నంరాజు నాగలక్ష్మి, ఉప్పులూరు ఎంపీటీసీ నిమ్మల కేశవకుమార్, పేరిచర్ల అరుణభార్గవి మహేష్‌కుమార్, అల్లూరి మాధవి, నాయకులు పేరిచర్ల కేశవరాజు, పెన్మత్స కృష్ణంరాజు, పేరిచర్ల పద్మనాభరాజు, రుద్రరాజు జగపతిరాజు, గాజుల శివ, పేరిచర్ల శ్రీహరిరాజు, తాత పెద్దిరాజు, జీ సుందర్‌కుమార్, వర్ధనపు ప్రసంగి, కుంఛాండ వెంకటేశ్వరరావు, యర్రా కేశవరావు, నిమ్మల బాబ్జీ, పొలు, మానుకొండ నాగరాజు, ఎలకపల్లి టోనీ, వేగేశ్న వేణు, టడటమల గోపాలకృష్ణమూర్తి, బొడ్డు సూరమ్మ, మంతెన రామరాజు, పైలా శ్రీను, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో గ్రామాల అభివృద్ధి

కాళ్ల: గతంలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్సార్ సీపీ పాలనలో ఏలూరుపాడు గ్రామం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పీవీఎల్ నరసింహరాజు అన్నారు. ఏలూరుపాడు గ్రామంలో బుధవారం రాత్రి ఎన్నికల ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అడుగడుగునా ఆయనకు మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికీ సీసీ రహదారులు, సీసీ డ్రెయిన్లు, వంతెన నిర్మాణాలు వేగవంతంగా చేసుకున్నామన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు, తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఏలూరుపాడు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి పీవీఎల్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ మేడిద జాన్సన్, ఎంపీటీసీ చిన్నాపరపు రాంబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు. మంతెన రవివర్మ, దాట్ల బాపిరాజు, పడమటి సుబ్బయ్య, మంతెన రామకృష్ణంరాజు, కోన జోసెఫ్, పడమట సతీష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో కొనసాగుతున్న చేరికలు

వీరవాసరం: గ్రామాల్లోని ప్రజలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైపే చూస్తున్నారని భీమవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. పంజావేమవరం గ్రామానికి చెందిన సుమారు 50 మంది టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ధ్యేయమన్నారు. జగనన్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆనందంతో కలకలాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గొలగాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్‌కుమార్, పంజా జానకీరామయ్య, పంజా శ్రీనివాస్, పంజా ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈవీఎంల నిర్వహణపై శిక్షణ

ఉండి: ఈవీఎంల నిర్వహణపై అధికారులకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్‌ఆదిత్య శిక్షణ ఇచ్చారు. గురువారం భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉండి నియోజవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పీడీఓలు, సెక్టార్ అధికారులు, డీటీలు, ఎన్నికల సిబ్బందికి ఈవీఎం, బ్యాలెట్ కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాడ్లపై నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకుడు ఎల్ నిర్మల్‌రాజ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈవీఎంల నిర్వహణపై క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు.